


టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం- తనా పదవిలోకి వచ్చేక డిపార్టు మెంటులో ప్రవేశపెట్టిన మార్పుల గురించీ - సాదించిన అబివృద్ధి గురించీ తన క్రింది ఉద్యోగికి ఉపన్యాస రూపంలో చెబుతూండగా ఫోన్ మ్రోగింది ఆయన వెంటనే రిసీవరందుకుని - హలో! టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్! అన్నాడు

పేరుకు ముందు తన హోదాను తగిలించడం ఎన్నడూ మరువని కారణంగా చాలా మందాయన ఇంటిపేరే టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ అని పొరబడుతూంటారు ఇంట్లో వాళ్ళయితే ఇంటి పేరు మరిచిపోయారు

నమస్కారం సార్! నా పేరు వీర వెంకట సత్యనారాయణ అర్జంటుగా మీరు నా ఎర్యాదు వినాలి సార్! అంటూ తన ఇంటి చిరునామా ఫోన్ నంబరు చెప్పి - మా ఫోన్ తిన్నగా పనిచేయడం లేదుసార్ ఎన్ని సార్లు ఎర్యాదు చేసినా ఎవరూ రావడం లేదు సార్! అన్నాడు ఫోన్లో మాట్లాడుతున్న అవతలివ్యక్తి

ఇలాంటి కంప్లయింట్సు జంబులింగానికి కొత్త కాదు అయన వెంటనే - సరే - మీ వివరాలు నోట్ చేసుకున్నాను మా వాళ్ళు వస్తారు- అని ఫోన్ పెట్టేశాడు

ఆయన క్రింది ఉద్యోగి కుతూహలంగా - ఎవరు సార్ ఫోన్ చేసి ? అనడిగాడు

ఆ: ఏదో పెర్సనల్ కాల్లే- అన్నాడు జంబులింగం అంత వరకూ తను సాదించిన అబివృద్ధి గురించి చెబుతున్న మూలాన జంబులింగానికీ ఎర్యాదు గురించి క్రింది ఉద్యోగికి చెప్పడానికిది సమయం కాదని ఎంచింది

ఆ సాయంత్రం జంబులింగం ఇంటికి అతిథులొచ్చారు డిపార్టుమెంటులో తను సాధించిన విశేషాల గురించి ఆయన వారికి వివరిస్తూండగా ఫోన్ వచ్చింది సాధారణంగా ఎప్పుడూ ఫోన్‌కు పక్కగా కూర్చోవడం జంబులింగం అలవాటు అందుకని ఆయన వెంటనే రిసీవరెత్తి - హల్లో! టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్! అన్నాడు

జంబులింగం గారా- నమస్కారం సార్- నా



వాషింగ్టన్‌లో యిటీవల జ... సమావేశంలో యాపిల్ పండ్ల ప్రయో... చర్చ జరిగింది. ప్రముఖ నటి మెరిల్ స్ట్రీప్ ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు. ఈమె 'మదర్ అండ్ అదర్స్' అనే ఆహార కార్యాచరణ సంఘం అధ్యక్షురాలిగా వుంటోంది. యాపిల్స్ సురక్షితమైనవన్న సాక్ష్యాధారాలున్నట్టు ఫెడరల్ ఏజెన్సీలు చెప్పటాన్ని ...ను విశ్వసించటం లేదంటోంది స్ట్రీప్. ఏపిల్ పండ్ల తొక్కల్లో కేన్సర్ ప్రమాదం వుందని ఒక వాదం!

పేరు వీరవెంకట సత్యనారాయణ. నా ఫిర్యాదు విషయమేం చేసారు. సార్!" అన్నాడవతలి వ్యక్తి.

"మా వాళ్ళు రాలేదా?" అన్నాడు జంబులింగం చిరాగ్గా.

"వచ్చారు సార్. ఓ అరగంటసేపు నా టెలిఫోన్తో ఆడుకుని ఏ లోపమూ లేదని చెప్పి వెళ్ళిపోయారు....."

"అయితే వాళ్ళు చెప్పిందే నిజం-" అని ఫోన్ పెట్టేశాడాయన. తన మాట మేరకు డిపార్టుమెంటు మనుషులు వెంటనే వెళ్ళినందుకాయనకు రవంత గర్వంకూడా కలిగి తనలో తనే ముసిముసిగా నవ్వుకున్నాడు.

"ఏమిటిసార్-" అనడిగారతిథులు కుతూహలంగా.

"ఏమీలేదు. మా డిపార్టుమెంటును మెచ్చుకుంటూ ఎవరో ఫోన్ చేశారు. ఇది నాకు మామూలే-" అన్నాడు జంబులింగం.

మర్నాడాయనకు బయటెక్కడో అఫీషియల్ మీటింగుంది. ఆరోజే కూతురి పెళ్ళి గురించి - చూపుల కొచ్చిన వారు నిర్ణయం తెలియబరుస్తారు. కబురు తీసుకుని బావమరిది పదకొండింటికి రావాలి.

"కబురు తెలియగానే - ఇంట్లో ఎవరో ఒకరు నాకు ఫోన్ చేయండి-"అంటూ ఆయన భార్యకు ఫోన్ నంబరిచ్చి వెళ్ళాడు.

మీటింగులో ఉండగా కూడా తను ఫోన్ దగ్గరే కూర్చుని - సరిగ్గా పదకొండు గంటల ప్రాంతంలో నాకు ఫోన్ వస్తుంది-" అని మిగతా వారికి చెప్పాడు.

మీటింగు పదిగంటలకు ప్రారంభమయింది. వివిధ సంస్థలకు సంబంధించిన అధినేతలు డిపార్టుమెంట్సు నిర్వహించడంలో తమకున్న సమస్యల గురించి చెప్పుకుంటున్నారు. కాసేపటికి జంబులింగం కలగజేసుకుని తను డిపార్టుమెంటులో సాధించిన ఘన విజయాల గురించి



చెబుతూండగా బల్లమీద ఫోన్ మ్రోగింది. ఆయన టైము చూసుకున్నాడు. పదకొండూ అయిదయింది.

"బావమరిది వచ్చేశాడన్నమాట - ఏం కబురు తెచ్చాడో-" అనుకుంటూ రిసీవరెత్తి -"హలో టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్-" అన్నాడు జంబులింగం.

"మీరేనా? నమస్కారం సార్! నా పేరు వీరవెంకట సత్యనారాయణ. మీకు గుర్తుండే ఉంటాను. నా ఫిర్యాదు విషయం ఏం చేశారుసర్!"

"మావాళ్ళొచ్చి చూశారుగా - కొన్నాళ్ళు వేచి చూడండి....."

"ఏం వేచిచూడడం సార్! మా చెల్లాయిని అత్తారు మాయింటికి రానివ్వడం లేదు. మా బావ మంచివాడే కానీ ఏమీ చేయలేక ఫోన్లో మాట్లాడుకోండని సలహా యిచ్చాడు. ఇప్పటికి ముప్పైసార్లు ఫోన్ చేశాను ముప్పై రోజుల్లో - ఒక్కసారీ ఆ నెంబరు దొరకదే!" అందవతలిగొంతు అసహనంగా.

"నేను నమ్మను ఫిర్యాదులు చేయడం మీకలవాటై ఉంటుంది. నేనెక్కడుంటే అక్కడికి వెదుక్కుంటూ ఫోన్ చేస్తున్నారు. ఇది మర్యాదకాదు......"

"నిజం చెప్పాలంటే నాకు మీనంబరు తెలియదు సార్.... నేను మా చెల్లాయికి ఫోన్ చేయాలనుకున్నప్పుడల్లా ఏదో రాంగ్ నంబరు తగుల్తోంది. ముప్పై సార్లలో మూడు సార్లు మీనంబరు తగిలింది. ఎలాగూ తగిలింది కదా అని ఓ ఫిర్యాదు చేస్తున్నాను......" అందవతలిగొం... దీనంగా.

జంబులింగం ముఖం అదోలాగైపోయింది.

"ఏమిటి విశేషం?" అన్నాడు జంబులింగం పక్కనున్న వ్యక్తి.

పాపం.... జంబులింగం... ఏం చెబుతాడు?